# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.

సర్క్యులర్ నెం.05/2026 తేది. 05-05-2026

## మేడే కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

డియర్ కామ్రేడ్స్.

3వ వేజ్ రివిజన్‌పై ఇంకా స్పష్టత రాలేదు. ఇది డాట్‌లోనే పెండింగులో వున్నది. అఫర్డబులిటీ క్లాజ్ నుండి మినహాయింపు గురించి ఎన్ని ప్రయత్నాలు చేసినా కొలిక్కి రావడం లేదు. ఎందుకంటే ఇది కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి వుంటుంది. ట్రాన్స్‌ఫర్ పాలసీ, ప్రమోషన్ పాలసీ లపై ఎలాంటి అభివృద్ధి జరగడం లేదు. బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్‌కు ఎన్ని రకాలుగా చెప్పినా వినిపించుకోవడం లేదు. ఇది దురదృష్టకర పరిణామం. దీనిపై చాలా వదంతులు వస్తున్నాయి. అవి వాస్తవాలు కావు.

2) ఐ.డి.ఎ.పై తేది. 27-02-2026న డి.పి.ఇ. ఒక ఆర్డర్ ఇచ్చింది. ఆ ఆర్డర్‌లో వున్న 5వ పేరాగ్రాఫ్ ఐ.డి.ఎ. రిలీజ్ కావడానికి అడ్డంకిగా మారింది. కానీ యూనియన్లు/అసోసియేషన్లు నిర్విరామంగా కృషి చేయగా తేది. 24-04-2026న 5.1% ఐ.డి.ఎ.ని కలుపుతూ డి.పి.ఇ. ఆర్డర్ ఇచ్చింది. అంటే తేది. 01-04-2026 నుండి 238.3% ఐ.డి.ఎ. వస్తుంది. (3.5% + 1.6%). డి.పి.ఇ. ఇచ్చిన ఆర్డర్ తర్వాత ఇంకా బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ ఆర్డర్లు ఇవ్వలేదు. కానీ మే నెల జీతంతో కలిపి ఇస్తామని తెలియజేశారు. ఇందులో ముఖ్యంగా జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల ఎరియర్స్ రావలసి వుంటుంది. బి.ఎస్.ఎన్.ఎల్. ఆర్డర్ ఇచ్చిన తరువాత దీనిపై స్పష్టత వస్తుంది గుర్తించాలి. తేది. 24-04-2026లో ఇచ్చిన ఆర్డర్‌లో తేది. 27-02-2026న ఇచ్చిన ఆర్డర్‌లోని 5వ పేరాగ్రాఫ్‌ని తొలగించడం జరిగింది. ఇది మంచి పరిణామమే.

3) తేది. 17-04-2026న బి.ఎస్.ఎన్.ఎల్. వారు జె.టి.ఒ.(టి), జె.ఇ.(టి), టి.టి. మరియు ఎ.టి.టి.ల అన్ని సర్కిల్స్ యొక్క సాంక్షన్ స్టేటంట్‌ని తెలియజేసింది. దాని ప్రకారం మన తెలంగాణలో జె.ఇ. క్యాడర్‌లో 343 పోస్టులు వున్నాయి (302 టెరిటోరియల్ + 41 నాన్ టెరిటోరియల్). ఇది తేది. 17-04-2026నాటి పరిస్థితి. కానీ మన రాష్ట్రంలో జె.ఇ. వర్కింగ్ వారు 302 సాంక్షన్ పోస్టులు వున్నాయి. దానికి బదులు 177 మంది జె.ఇ.లు పనిచేస్తున్నారు.

(బి) టి.టి క్యాడర్‌లో తేది. 17-04-2026 నాటి పరిస్థితి 448 (405 టెరిటోరియల్, 43 నాన్ టెరిటోరియల్). కానీ తేది. 01-01-2026 నాటికి వర్కింగ్ స్ట్రేంత్ 282 + 1 (టెలిగ్రాఫ్) (సి) అదే విధంగా ఎ.టి.టి. క్యాడర్‌లో తేది.17-04-2026 నాటికి 447 సాంక్షన్డ్ పోస్టులు వున్నాయి. దీంట్లో (404 టెరిటోరియల్, 43 నాన్ టెరిటోరియల్). తేది. 01-01-2026 నాటికి వర్కింగ్ స్ట్రేంత్ 436 + 9 క్యాజువల్ లేబర్ + 5 టి.ఎస్.ఎం. వీటి ఆధారంగా బి.ఎస్.ఎన్.ఎల్.లో రిక్రూట్‌మెంట్స్ జరగవచ్చునని భావిస్తున్నాము వేచి చూడాలి.

4) ఈ మధ్యలో మన రాష్ట్రంలో ప్రత్యేకించి సంగారెడ్డి బి.ఎ.లో అక్కడి మేనేజ్‌మెంట్ పిక్ & చ్యూస్ పద్ధతిలో ట్రాన్స్‌ఫర్స్ చేస్తు, పనిచేస్తున్న స్టాఫ్‌ను పని చేయనీయకుండా చేయుచున్నారు. ఇది మంచి పరిణామం కాదు. ఎందుకంటే బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ ఇంత వరకు ట్రాన్స్‌ఫర్ పాలసీపై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదు. ఒక వేళ పాత పద్ధతిలో చేయాలంటే దానికి విధి విధానాలు ఉన్నాయి. కానీ వాటన్నింటినీ తుంగలో త్రొక్కి సంగారెడ్డి మేనేజ్‌మెంట్ కక్షపూరిత ట్రాన్స్‌ఫర్లు చేస్తున్నారు. ఈ విషయాన్ని కూలంకషంగా సి.జి.ఎం.టి., జి.ఎం.హెచ్.ఆర్. మరియు డి.జి.ఎం. (అడ్మిన్) గార్ల దృష్టికి తీసుకువెళ్ళాము. కానీ వారిలో సరియైన స్పందన కనిపించుట లేదు. ఇది విచారకరం. ఒక వేళ పరిస్థితులు ఇలా కొనసాగితే ఆందోళనలోకి వెళ్ళే పరిస్థితి రావచ్చు గుర్తించాలి. వి.ఆర్.ఎస్. తర్వాత స్టాఫ్ లేరు. అయినా సంగారెడ్డి మేనేజ్‌మెంట్ కక్షపూరితంగా చర్యలు చేపట్టుట ఖండించతగినది.

5) మన సర్కిల్ అత్యవసర కార్యవర్గ సమావేశము తేది. 23-05-2026న హైదరాబాద్‌లోని మన సర్కిల్ యూనియన్ కార్యాలయం కాచీగూడలో కా॥ బి. సునిత గారి అధ్యక్షతన ఉ॥ 10.00 గంటలకు ప్రారంభమగును. కావున జిల్లా కార్యదర్శులు, సర్కిల్ కార్యవర్గ సభ్యులు, మరియు చురుకైన కార్యకర్తలు సమావేశములో పాల్గొనాలని కోరుచున్నాము.

భవదీయుడు,

**విప్లవాభివందనములతో...**

(సంతకం)

(కా॥ ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
ఎన్.ఎఫ్.టి.ఇ.తెలంగాణ